మనం
కృష్ణా / గుంటూరు
ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు
సోమవారం | 16 | మార్చి | 2026 | పేజీలు: 8

## నేడు పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ




3 లో

# వసంత వర్సెస్ కోగంటి

ఒకరిపై ఒకరు విమర్శలు

మట్టి దోపిడిలో వసంత నామ్మర్ది అంటూ కోగంటి సత్యం ఆరోపణలు

వసంతపై కోగంటి మళ్ళీ ఫైర్





మెలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, ఆయన బామ్మర్ది పోసాని కోటేశ్వరరావుపై కోగంటి సత్యం సంచలన ఆరోపణలు చేసారు. బావబామ్మర్దులు కలిసి మైలవరం నియోజకవర్గాన్ని నిలువునా దోచుకుంటున్నారని కోగంటి ధ్వజమెత్తారు. కొండలను పిండి చేసి వేల టన్నుల మట్టిని అక్రమంగా అమ్ముకున్నారని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. విటిపిఎస్ బూడిద చెరువును ఎమ్మెల్యే వసంత, ఎంపీ కేశినేని చిన్ని చెరిసగం పంచుకున్నారని ఆరోపించారు. బూడిద చెరువు టెండర్లు దక్కకపోవడంతోనే స్థానికులను రెచ్చగొట్టి నిరాహార దీక్షలు చేయించారని అన్నారు.

-విజయవాడ, మనంబ్యూరో

5 లో

# పీ4తో పురోగతి

**కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

జిల్లాలో పీ4 కార్యక్రమం విజయవంతంగా అమలవుతోందని.. మార్గదర్శుల చేయూతతో బంగారు కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నిండుతున్నాయని, ఇంత మంచి కార్యక్రమానికి ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అందిస్తున్న భాగస్వామ్యం గొప్పదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.




4 లో

-విజయవాడ, మనంబ్యూరో

## కోనేరు అచ్చమాంబ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం




4 లో

## మైనార్టీ కుటుంబాలకు ప్రభుత్వం అండ



4 లో

## పలు శుభ వేడుకలలో పాల్గొన్న సామినేని



జగ్గయ్యపేట మార్చి 15 మనం న్యూస్ః ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆదివారం పలు వేడుకలలో పాల్గొన్నారు. జగ్గయ్య పేట పట్టణంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్లో పట్టణానికి చెందిన ప్రముఖ పాత్రికేయుడు జూటూరి అప్పారావు కుమార్తె వివాహ వేడుకలు సందర్భంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఉప్పలమ్మ తల్లి కొలుపుల కార్యక్రమా లలో పాల్గొన్న సామినేని ఉదయభాను జగ్గయ్యపేట పట్టణంలోని చాకలి బజారుకు చెందిన యడవల్లి సతీష్ (భద్ర) స్వగృహంలో ఉప్పలమ్మ తల్లి కొలుపు కార్యక్రమం అలాగే జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామానికి చెందిన రామడుగు మనోజ్ స్వగృహంలో ఉప్పలమ్మ తల్లి కొలుపు కార్యక్రమం మరియు జగ్గయ్యపేట పట్టణానికి చెందిన కొత్తపల్లి నాగరాజు స్వగృహం నందు శ్రీ ఉప్పలమ్మ తల్లి కొలుపు కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు.అదేవిధంగా,జగ్గయ్యపేట పట్టణంలోని రంగు బజారుకు చెందిన మీసాల వెంకన్న స్వగృహం నందు ఏర్పాటు చేసిన వీర్ల కొలుపు కార్యక్రమంలో సామినేని ఉదయభాను పాల్గొన్నారు.అదేవిధంగా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసీ కాలనీకు చెందిన ముద్ర శ్రీహరి స్వగృహం నందు ఏర్పాటు చేసిన శ్రీ సత్తెమ్మ తల్లి పూజా కార్యక్రమంలో సా మినేనిఉదయభాను పాల్గొనారు.


## ఘనంగా దేవినేని జన్మదిన వేడుకలు

జగ్గయ్యపేట, మార్చి 15 మనం న్యూస్ః ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ జన్మదిన వేడుకలను పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జగ్గయ్యపేట పట్టణం, నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ పుట్టినరోజు సందర్భంగా నేతలు కార్యకర్తలతో కలిసి పట్టణ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు శుభాకాంక్షలు అని తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్ ప్యాకెట్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## వివాహ వేడుకలలో పాల్గొన్న తన్నీరు
## నాగేశ్వరరావు దంపతులు

జగ్గయ్యపేట, మార్చి 15 మనం న్యూస్ః జగ్గయ్యపేట పట్టణం చిల్లకల్లు రోడ్డు శుభమస్తు ఫంక్షన్ హాల్ నందు జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామానికి చెందిన ప్రముఖ పాత్రికేయులు జూటూరి అప్పారావు-జాన్ బి దంపతుల కుమార్తె మున్ని రిసెప్షన్ వేడుకలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మరియు వారి సతీమణి సుధారాణి దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృధ్వీరాజ్, ముక్త్యాల గ్రామ నాయకులు షేక్ నాగుల్ మీరా, మండల సోషల్ మీడియా విద్యార్థి అనుబంధ విభాగాల అధ్యక్షులు పల్లెబోయిన ఉమారావు , బరిగెల వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## రౌడీషీటర్లుకు కౌన్సెలింగ్ నిర్వహించిన సర్కిల్ ఇన్స్పెక్టర్




మైలవరం, మార్చి 15 మనం న్యూస్: కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్.వి. రాజశేఖర్ బాబు, ఆదేశాల మేరకు, డిసిపి రూరల్ లక్ష్మీనారాయణ, మార్గదర్శకత్వంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు కొత్తూరు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, క్రైమ్ సస్పెక్టులు మరియు లా అండ్ ఆర్డర్ సస్పెక్టులను పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా రౌడీషీటర్లకు గట్టిగా హెచ్చరిస్తూ, భవిష్యత్తులో ఎటువంటి నేరాలకు పాల్పడినా, గొడవలు సృష్టించినా లేదా శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటా మని తెలిపారు. చిన్న తప్పిదం జరిగినా సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే పీడీ చట్టం (పి డి యాక్ట్) అమలు చేసి జైలుకు పంపించ బడతారని స్పష్టం చేశారు. ప్రజలలో శాంతి భద్రతలను కాపాడేందుకు మరియు నేరాలను నివారించేందుకు పోలీస్ శాఖ ఇలాంటి చర్యలను నిరంతరం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న 'శ్రీకాళహస్తీశ్వర మహత్యం' నాటకం


**కళాకారులను**


**పోత్సహించాల్సిన బాధ్యత**

**అందరిపై ఉంది**

**పారిశ్రామిక వేత్త కోగంటి సత్యం**

విజయవాడ,మార్చి,15,(మనం న్యూస్)ః కళాకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని,డిజిటల్ యుగంలో కళలు కనిపించడం లేదని,ప్రభుత్వాలు,ప్రజలు కళాకారులను,పోత్సహించి గౌరవించు కోవాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త కోగంటి సత్యం పేర్కొన్నారు. స్దానిక హనుమంతరాయ గ్రంధాలయంలో అగురు త్రినాధ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన శ్రీకాళహస్తీశ్వర మహత్యం నాటకం ప్రదర్శన చూపరులను,అకట్టుకుంది. నాటకాన్ని తిలకించి ప్రేక్షకుల, అతిధులు కళాకారులకు అభినందనలు తెలియజేశారు. ప్రముఖ రంగస్థలం లో విశేష సేవలు అందించిన పలువురిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం, మాజీ కార్పొరేటర్ డాక్టర్ కాకు మల్లికార్జున యాదవ్ నాగవంశీ కార్పొరేషన్ చైర్మన్ వై రమణరావు తదితరులు కళాకారులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్త కోగంటి సత్యం మాట్లాడుతూ కళాకారులను పోత్సహించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని,నాటకాలు నేడు కనుమరు





గౌతున్నాయని, కళాకారులను పోత్సహిస్తేనే నాటక రంగం ప్రాణం పోసుకుంటుందని కోగంటి సత్యం అన్నారు,అనంతరం టిడిపి నాయకులు,మాజీ కార్పోరేటర్ కాకు మలికార్జున యాదవ్ మాట్లాడుతూ సాంస్కృతిక కళా రంగాన్ని మరింత బలోపితం చేయాలని,ఆ దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని,కళల పట్ల అందరు అభిమామాన్ని చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రంగస్ధల కళాకాలు,ప్రముఖులు తదితరులు పాల్గోన్నారు.

## కార్ల్ మార్క్స్ ప్రపంచానికి దిక్సూచి

**కార్ల్ మార్క్స్ 143వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**



విజయవాడ,మార్చి,15,(మనం న్యూస్)ః మార్క్స్ ఆశయాలు మానవాళికి అనుసరణీయమని, పెట్టుబడిదారి విధానాలకు వ్యతిరేకంగా విప్లవాత్మకమైన మార్పుకు నాంది పలకడానికి పెద్దఎత్తున కృషి చేసిన కార్ల్ మార్క్స్ ప్రపంచానికి దిక్సూచిగా నిలిచారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. శనివారం ప్రపంచ కమ్యూనిస్టు సిద్ధాంతకర్త కార్ల్ మార్క్ 143వ వర్ధంతిని పుష్కరించుకుని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, సీపీయం నాయకులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షతన విజయవాడలోని హనుమాన్పేటలో గల మార్క్స్ ఎంగిల్స్ విగ్రహాలకు ఆయన పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రపంచ మానవాళిని చౌతన్య పరిచి సమసమాజ స్థాపనే పరిస్థితులను మార్చుగలదని ఉద్బోధించిన మీఉన్నతమైన తత్వవేత్తని కొనియాడారు. పెట్టుబడిదారి, దోపిడీ విధానాలను రూపుమాపితే ప్రజలను సమాన హక్కులు దక్కుదాయని భావించి ప్రజలను చైతన్య పరచడంలో విజయం సాధించారని అన్నారు. విపత్కర ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టులాడుతున్న ప్రపంచాన్ని బయటపడేందుకు అయన అనుసరించిన మార్గం అనుసరణీయమని తెలిపారు. సీపీయం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్ల్ మారక్స్ వర్ధంతి సభలు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఆయన ముందు అనేకమంది తత్వవేత్తలు సమాజం గురించి పలు రకాలుగా విశ్లేసించి విఫ్లమయ్యారని అన్నారు. అందులో నుండి వచ్చినదే కమ్యూనిస్టు మెనిఫెస్టో అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు,కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ,తాడి పైడియ్య, కొట్టు రమణారావు,కార్యవర్గ సభ్యులు తూనం వీరయ్య,సింగరాజు సాంబశివరావు,ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.యుగంధర్, ఏఐటీయూసీ అధ్యక్షుడు కేఆర్ ఆంజనేయులు,కోటా రాంబాబు, నడికుదిటి వెంకటేశ్వరరావు, రాయన గురునాథం,మారుతీ రావు,సిపిఎం నాయకులు ఆంజనేయులు,దుర్గారావు తదితరులతో పాటు సీపీఐ, సీపీయం నాయకులు, పాల్గొన్నారు.

# జిఆర్సీ సంస్థ,అమరావతి రన్నర్స్ సేవలు అభినందనీయం

**మారకద్రవ్యాలపై అవగాహన**

**ఘనంగా జీఆర్సీ ముగింపు వేడుకలు**









విజయవాడ,మార్చి,15,(మనం న్యూస్): అమరావతి రన్నర్స్ సహకారంతో జరిగిన జీఆర్సీ 2026ను రైడర్స్ కార్యక్రమానికి విశేష స్పందన,తోర్పాటు అందించి ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఫిబ్రవరిలో రెండు, మార్చిలో రెండు.. ఇలా మొత్తం నాలుగు రైడ్ల సిరీస్ను దిగ్విజయంగా పూర్తి చేశామని. ఈ క్రమంలో మొత్తం 210 కిలోమీటర్ల దూరాన్ని అధిగమించడం జరిగిందని. ఈ నాలుగు రైడ్లలో కలిపి మొత్తం 75 మంది రైడర్స్ పాల్గొనగా, సగటున ప్రతి రైడ్కు 55 మంది హాజరయ్యారు. విజయవాడకు చెందిన 43 మంది రైడర్స్ మొత్తం నాలుగు రైడ్లను పూర్తి చేయడం చాలా గర్వకారణమని వారికి. ప్రత్యేక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపారు. అంజని నాలుగు రైడ్లను పూర్తి చేసిన ఏకైక మహిళా రైడర్ అంకితభావం మా అందరికీ స్ఫూర్తిదాయకమని,



రుచిర దేవి రెండు రైడ్లను పూర్తి చేసి, 50 కిలోమీటర్ల మైలురాయిని దాటినందుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లను అధిగమించే ఆత్మవిశ్వాసం మీకు లభించాలని ఆశిస్తున్నామన్నారు.

**సాయి** : రైడర్లకు ఆన్-కోర్స్ సపోర్ట్ అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

**రమేష్ యార్లగడ్డ** : ఫిబ్రవరి రైడ్స్ కోసం అల్పాహారాన్ని స్పాన్సర్ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**డెకాథ్లాన్** : మార్చి 8వ తేదీ రైడ్కు బ్రేక్ఫాస్ట్ స్పాన్సర్ చేయడంతో పాటు, రైడర్ల సాధించిన విజయాలకు వారిని సత్కరించినందుకు ధన్యవాదాలు తెలిజేశారు.

**సతీష్ సాదినేని:** చివరి రైడ్లో అల్పాహారాన్ని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు.

**ఈవెంట్ కార్యక్రమాలు:**

మొదటి రైడ్లో నది దాటడం పోటీని ప్రోత్సహించాం. మత్తుపదార్థాల పట్ల అవగాహన కల్పించేందుకు రెండు రైడ్ల పొడవునా " Say No to –rugs" ప్రచారాన్ని నిర్వహించాం. అందరి భద్రత దృష్ట్యా చివరి రైడ్లో డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ వాడకూడదు అనే నిబంధనను అమలు చేశాం.మీ స్ఫూర్తి, టీమ్ వర్క్ మరియు కలిసి నడిచే మీ నిబద్ధత ఈ సిరీస్ను సురక్షితంగా, చిరస్మరణీయంగా మార్చి వేడుకలు. తి రైడర్కు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మళ్ళీ తదుపరి రైడ్లో కలుద్దాం! అని లీడ్ రైడర్ నిషి అన్నారు.



## బహుజన రాజకీయ ఉద్యమ శిల్పి

# మాన్యశ్రీ కాన్సిరాం

- **ఎంపిటిసి.ఉదయ్ కిరణ్**
- **దేశ పార్లమెంట్ భవనంలో సబ్బండ కులాలు అడుగులు వేయించిన నాయకుడు కాన్సిరాం.**
- **భారతదేశ రాజకీయ చరిత్రలో విస్మరించబడిన బహుజన కులాలకు స్థానం కల్పించిన రాజకీయ దురంధరుడు కాన్షిరం**
- **ఘనంగా జరిగిన బీఎస్పీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మన్యశ్రీ కాన్షీరాం 92వ జయంతి వేడుకలు**

కంచికచర్ల,మార్చి 15(మనం న్యూస్): బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ కాన్సిరాం 92వ జయంతి కార్యక్రమం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు యూత్ నాయకులు బడుగు కోటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదటగా భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షీరాం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ రాజ్యాధికారానికి దూరంగా ఉన్నటువంటి అనేక కులాలను దగ్గరకు చేర్చుకొని బహుజన కులాలుగా మార్చి అధికారపు సింహాసనం మీద కూర్చోబెట్టిన గొప్ప రాజకీయ ఉద్యమ శిల్పి కాన్షీరాం అన్నారు.

ఓటుకి నోటు పంచుతూ ఓటర్లకు చీపులికరు పంచుతూ ఓటర్లను బానిసలుగా చేసిన రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా బీఎస్పీ పార్టీని స్థాపించి అదే ఓటర్లను వారిని బానిసలుగా మార్చిన రాజకీయ పార్టీల గుండెల మీద ఏనుగు అంబారీ ద్వారా ఊరేగించి రాజ్యాధికారపు సింహాసనం మీద కూర్చోబెట్టిన గొప్ప అంబేద్కర్ వారసుడు కాన్షీరాం అని అన్నారు. రాజకీయ అధికారమే సామాజిక మార్పుకు మాస్టర్ కి అనే మహత్తర ఆలోచనతో దేశవ్యాప్తంగా దళితులను,ఆదివాసీలను ,ఇతర వెనుకబడిన వర్గాలను మరియు మైనార్టీలను ఒకే బహుజన శక్తిగా ఏకం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.నేటి బహుజన యువత కాన్షిరం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధికార పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు జంగా తిరుపతిరావు, కిరణ్, గారపాటి వంశీ ,నూతన్ ,కిషోర్ ,కాటూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం ప్రజలకా లేక కీచక ఎమ్మెల్యే, ఎంపీలకా

**ఆర్ వై ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు**

**పరుచూరి రాజేంద్ర బాబు**

గాంధీనగర్ -మార్చి 15 మనం న్యూస్: రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం పదేపదే ఇది మంచి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెబుతున్నటువంటి కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి ప్రభుత్వమా లేదా తప్పుడు పనులు చేస్తూ ప్రజాస్వామ్యానికి కళంకం తేస్తున్న కీచక ఎమ్మెల్యే, ఎంపీలకా అని ఆర్ వై. ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు ప్రశ్నించారు. రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో వెలుగు చూస్తున్న ఘటనలు చూస్తుంటే పాలన ఏ దిశలో సాగుతుందో అర్థం అవుతుందని ఒకవైపు మహిళలపై వేధింపులు, మరోవైపు రేవ్ పార్టీలు, ఇంకోవైపు ఇసుక మైనింగ్ రేషన్ మాఫియా దందా రాజ్యమేలుతోందని పేర్కొన్నారు.ఎంపీ, ఎమ్మెల్యే ల వ్యవహార శైలి ప్రజాస్వామ్యానికి కలంకంగా మారిందన్నారు. ప్రజల ఓట్ల ద్వారా గెలిచిన నాయకులు ప్రజా సమస్యలను పరిష్కరించాల్సింది పోయి వ్యాసనాలు, అక్రమ సంబంధాలు, ఆక్రమణలు, అక్రమాలు, అనైతిక చర్యలలో మునిగిపోతున్నారని చెప్పారు.మొన్న ఒక కీచక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మహిళలతో ఏవిధంగా ప్రవర్తించాడో చూసాం. నిన్న హైదరాబాదులో ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్, డ్రగ్స్ తీసుకొని రేవు పార్టీలలో పోలీసులు అధికారుల మీద ఏ విధంగా దాడికి ప్రయత్నించాడు గమనించాం. రోజుకో ఘటన జరుగుతున్న నేపథ్యంలో క్రింది స్థాయి చోటా మోటా నాయకుల నుండి పై స్థాయిలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీల వరకు రోజుకో ఘటన వెలుగు చూస్తున్న ప్రభుత్వ పెద్దలు చర్యలు తీసుకోకుండా మౌనం వహించడం వెనుక అంతరార్థం ఏమిటో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. గతంలో ప్రజాప్రతినిధులు అంటే ప్రజాసేవకు నమ్మకానికి ప్రజాస్వామ్య విలువలకు ప్రతీక గా ఉన్నారని నేడు ప్రజాప్రతినిధులు అంటే డ్రగ్ పార్టీలు రేవు పార్టీలు పేకాట క్లబ్బులు అక్రమ సంబంధాలు ఆక్రమ ఇసుక గ్రావెల్ రేషన్



మార్చే కు దందాలకు అడ్డాగా మారారు అన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ఎంపీలను తక్షణమే భారతరఫ్ చేయాలని ప్రజా ప్రతినిధుల ప్రవర్తనపై కట్టిన నియమావళి అమలుచేసి రాష్ట్రంలో అసెంబ్లీ స్పీకర్ కేంద్రంలో పార్లమెంటు స్పీకర్లు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన నియమావళి అమలకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## 100 మంది ముస్లీం కుటుంబాలకు

# రంజాన్ తోఫా అందజేత

కంచికచర్ల,మార్చి 15(మనం న్యూస్ ): మండల పరిధిలోని గొట్టుముక్కల గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోగినేని అమర్నాథ్ సహకారంతో రంజాన్ పండగను పురిష్కరించుకుని లక్షా ఐదు వేల రుపాయలు విలువ చేసే 100 మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను కానుకగా 13 రకాల సరుకుల కిట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టి అధ్యక్షుడు,మార్కెట్ యార్డు చైర్మన్ కోగంటి బాబు పాల్గొని రంజాన్ తోఫా కిట్లను ఆదివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా కోగంటి బాబు మాట్లాడుతూ, ముస్లిం సోదరులకు పవిత్ర మాసం రంజాన్ మాసం అని అన్నారు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఉపవాస దీక్ష చేపట్టి అల్లాహ్ కృప కోసం ప్రార్థన చేస్తారన్నారు.ముస్లీం సోదరులు, సోదరి, సోదరి మణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు కోగంటి. పేద ముస్లీం కుటుంబాల వారు సైతం సంతోషంగా పండుగ జరుపుకోవాలన్నారు. ముస్లీం కుటుంబాల వారికి రంజాన్ తోఫాను అందించేందుకు ముందుకు వచ్చిన గ్రామ తెదేపా పార్టీ అధ్యక్షుడుని గోగినేని అమర్నాథ్ ను కోగంటి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుల్లిమల్లి రాజ్ కుమార్,వార్డు మెంబర్లు, గ్రామసోసైటి అధ్యక్షుడు గుదే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## నేడు పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ,మార్చి,15,(మనం న్యూస్): నేడు 16వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం ... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపడుతునున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. అదేవిధంగా డివిజనల్, మండలస్థాయిలో రెవెన్యూ క్లినిక్ లు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రజలు తమ రెవెన్యూ అర్జీలను ఈ క్లినిక్లలో అందజేయాలని సూచించారు. అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# పీ4తో పురోగతి

**కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ,మార్చి 15 (మనం బ్యూరో ): జిల్లాలో పీ4 కార్యక్రమం విజయవంతంగా అమలవుతోందని.. మార్గదర్శుల చేయూతతో బంగారు కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నిండుతున్నాయని, ఇంత మంచి కార్యక్రమానికి ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అందిస్తున్న భాగస్వామ్యం గొప్పదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఆదివారం విజయవాడ గాంధీనగర్లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కార్యాలయంలో పీ4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శుల సహకారంతో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. భవనంలో కొత్తగా ఏర్పాటు చేసిన లిఫ్ట్ను కలెక్టర్ లక్ష్మీశ.. ప్రముఖ పారిశ్రామికవేత్త చల్లా రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. మధుమూర్తి, అడ్వాన్స్ ఆక్వా బయోటెక్నాలజీస్ చైర్మన్ డా. పి.శ్రీనివాసులు, ఐఆర్సీఎస్ రాష్ట్ర శాఖ చైర్మన్ వైడీ రామారావు, జిల్లా శాఖ చైర్మన్ డా. జి.సమరం తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పీ4తో సహా వివిధ సేవా కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో జిల్లా కమిటీ విశేష కృషిచేస్తోందన్నారు. గౌరవ సీఎం పిలుపుతో వివిధ రంగాల్లోని ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, సేవాతత్పరులు పెద్దఎత్తున ముందుకు వస్తున్నారన్నారు. జిల్లాలో దాదాపు 78 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని.. అయిదువేల మంది మార్గదర్శులు రిజిస్టర్ అయ్యారని తెలిపారు. మార్గదర్శులు అందించే సహకారంతో వస్తున్న ఫలితాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ మరింత ముందడుగు వేసేలా చొరవచూపుతున్నట్లు తెలిపారుప్రముఖ పారిశ్రామికవేత్త చల్లా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సేవాభావంతో ఆపన్నులకు అభయహస్తం అందిస్తూ ముందుకు సాగుతున్న రెడ్ క్రాస్ సొసైటీ ఏ కార్యక్రమం చేపట్టినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ కె.మధుమూర్తి మాట్లాడుతూ ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ అందిస్తున్న సేవలు అనేక మందికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ఇప్పటికే వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ కళాశాల విద్యార్థులను కూడా కార్యక్రమాల్లో పెద్దఎత్తున భాగస్వాములను చేయాలన్నారు. అడ్వాన్స్ ఆక్వా బయోటెక్నాలజీస్ చైర్మన్ డా. పి.శ్రీనివాసులు మాట్లాడుతూ రెడ్క్రాస్ జిల్లా కమిటీ చేస్తున్న సేవలను స్వయంగా చూశానని, ఈ కార్యక్రమంలో తనవంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ చైర్మన్ వైడీ రామారావు, వైస్ చైర్మన్ పి.రామచంద్రరాజు, జిల్లా చైర్మన్ డా. జి.సమరం తదితరులు రెడ్క్రాస్ సేవలను, భవిష్యత్తు కార్యాచరణను వివరించారు. పీ4 కార్యక్రమం ద్వారా ఎన్నో పేద కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ వైస్చైర్మన్ డా. వెలగా జోషి, సెక్రటరీ ఇ.చిట్టిబాబు సభ్యులు బలరాం, జయరాజు, భాష్యం జోషి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# కోనేరు అచ్చమాంబ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

- **ఎంపీ కేశినేని శివనాద్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**

విజయవాడ,మార్చి,15,(మనం న్యూస్) : కోనేరు అచ్చమాంబ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని), తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు అన్నారు. ట్రస్ట్ ఏర్పాటు చేసి 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పడమటలోని హై స్కూల్ రోడ్డు రైతు బజార్ వద్ద ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో 11వ డివిజన్ శానిటరీ కార్మికులకు నూతన వస్త్రాలు, చెత్త సేకరణ తోపుడు బండి, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని ) మాట్లాడుతూ... కోనేరు అచ్చమాంబ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రత్యేక పేద విద్యార్థులకు విద్యాపరంగా తోడ్పాటు అందిస్తున్నారన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లో సైతం ట్రస్ట్ భాగస్వామిగా ఉండటం అభినందనీయమన్నారు. ట్రస్ట్ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కోవిడ్ సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన శానిటరీ కార్మికులకు నూతన వస్త్రాలు అందజేసి సత్కరించుకోవడం సంతోషకరమన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. సమాజ సేవ తత్పరత ఉన్న కోనేరు అచ్చమాంబ చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షించారు. రూ . 50,000 వ్యయంతో డివిజన్ శానిటరీ కార్మికులకు ఉపయోగపడే ఒక ప్లాట్ఫారం రిక్షా, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. మేనేజింగ్ ట్రస్టీ కోనేరు వెంకట రమేష్, సభ్యులు నాయిని ఝాన్సీ రాణి, కొల్లిపర రాజ్యలక్ష్మి, కోనేరు రాజేష్, కోనేరు రూపేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, పొట్లూరి సాయిబాబు, ముమ్మినేని వెంకటప్రసాద్, 11వ డివిజన్ టిడిపి అధ్యక్షులు నాదెళ్ల రాజేష్, సీనియర్ నాయకులు జాస్తి సురేష్, పాలడుగు ప్రసాద్, దేవరపల్లి ఆంజనేయులు, పామర్తి కిషోర్, పట్నాల సదాశివరావు, కొనసాని నాగమణి, రొయ్యూరు శ్రీనివాస్, కలగ్ర మాధవి, మునగాల చిన్న పిచ్చయ్య, యలమంచిలి సత్య వరప్రసాద్, బంగారు మురళీకృష్ణ లతో పాటుగా తోపుడు బండ్లు అందుకున్న చిరు వ్యాపారులు ఆకుల దుర్గ, గుడివాడ శాంతమ్మ పాల్గొన్నారు.




# అక్షర ఆంధ్ర ఫైనల్ పరీక్ష విజయవంతం

- **95,598 మంది పరీక్షకు హాజరు**
- **వాంబే కాలనీలో పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ,మార్చి,15,(మనం ప్రతినిధి): అక్షరాస్యతను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న అక్షర ఆంధ్ర (ఊపిరిఅక్షీ) ఫైనల్ పరీక్ష ఆదివారం ఎన్టీఆర్ జిల్లాలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ పరీక్షకు జిల్లాలో మొత్తం 97,047 మంది అభ్యర్థులను అక్షర ఆంధ్ర యాప్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేయగా, అందులో 95,598 మంది పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ విజయవాడలోని వాంబే కాలనీ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణను పరిశీలించారు. పరీక్షలు సజావుగా జరుగుతున్న తీరును అధికారులతో




కలిసి పరిశీలించి అభ్యర్థులతో మాట్లాడి వారికి ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను ముఖ్యంగా మహిళల్లో అక్షరాస్యత పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చదవడం, రాయడం, ప్రాథమిక గణితం మాత్రమే కాకుండా డిజిటల్ లావాదేవీలపై కూడా అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా జీవన నైపుణ్యాలు పెంపొందడంతో పాటు వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, దాని ద్వారా కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్య నోడల్ ఆఫీసర్ జి. ప్రసాదరావు, యూసీడీ పీవో ఎం.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ కుటుంబాలకు ప్రభుత్వం అండ



**రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

విజయవాడ,మార్చి,15,(మనం న్యూస్): మైనార్టీలకు నిత్యం ప్రభుత్వం అండగా ఉంటుందని సెంట్రల్ ఎంఎల్ఏ బోండా ఉమామహేశ్వరావు అన్నారు. ఆదివారం 28వ డివిజన్ భాను నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కార్పొరేటర్ వీరమాచినేని లలితా కిషోర్ ఆధ్వర్యం లో డివిజన్ లోని 100 మైనారిటీ కుటుంబాలకు రంజాన్ తోఫా ను మరియు 29వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 500 కుటుంబాలకు సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని అందింజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ :- రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా మైనార్టీ ముస్లిం సోదరులు, సోదరీమణ ులందరికీ హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తు, ఈ పవిత్ర మాసం ప్రతి కుటుంబానికి శాంతి, సంతోషం, సమృద్ధి తీసుకురావాలని, అల్లాహ్ ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుంది, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మైనార్టీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయబడ్డాయి. ముఖ్యంగా మసీదుల్లో సేవలందించే ఇమాములు, మౌజిన్లకు జీతాలు అందించే కార్యక్రమాన్ని మొదటిగా ప్రారంభించడం జరిగింది. అలాగే మైనార్టీల అభ్యున్నతి కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.మైనార్టీ పిల్లలు మంచి విద్యను పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోంది అని, కుటుంబాల్లో ఉన్న పిల్లల సంఖ్యను బట్టి తల్లులకు ఆర్థిక సహాయం అందించే తల్లికి వందనం వంటి పథకాలు అమలు చేస్తు, మహిళల సంక్షేమం కోసం బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగింది. అలాగే వృద్ధులకు అందించే పింఛన్లను రూ.3000 నుండి రూ.4000కు పెంచి వారికి ఆర్థిక భరోసా కల్పించారు, భవిష్యత్తులో కూడా మైనార్టీల అభివృద్ధికి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకువస్తామని తెలియజేస్తూ, మైనార్టీ సోదరులు, సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు.



# జాతర మహోత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి

విజయవాడ రూరల్,మార్చి,15,(మనం న్యూస్): ఇబ్రహీంపట్నం మండలం, మూలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ అంకాళమ్మ తల్లి 12వ జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ జాతర మహోత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వెలంపల్లి శ్రీనివాసరావు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 'అమ్మవార్ల కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నాను. గ్రామ దేవతల జాతరలు మన సంస్కృతికి ప్రతీకలని, ఇటువంటి ఉత్సవాలు భక్తిభావంతో పాటు గ్రామాల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని' ఆయన పేర్కొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- **పుట్టగుంట సతీష్**

హనుమాన్ జంక్షన్, మార్చి 15 ( మనం న్యూస్)ః మత సామరస్యానికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుందని విశ్వ హిందూ పరిషత్ నేషనల్ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్ అన్నారు. బిన్నత్వంలో ఏకత్వానికి పేరైన భారత దేశం లో అన్ని మతాలకు సముచిత గౌరవం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ తమ మతాన్ని గౌరవించుకుంటూ,ఇతర మతాలను గౌరవించే అద్భుతమైన సంప్రదాయం నెలకొనడం గొప్ప విషయం అన్నారు. ఆదివారం సాయంత్రం బొమ్ములురు లోని తన ఐ ఎన్సీ 1947 లెదర్ ఇండస్ట్రీ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరికీ స్వయంగా హలీమ్, అల్పాహారం అందించారు. కార్యక్రమానికి విచ్చేసిన పలువురు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇఫ్తార్ విందు నిర్వహిస్తూ మత సామరస్యాని చాటుతున్న పుట్టగుంట సతీష్ కుమార్ అభినందనీయులు అని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.యువ పారిశ్రామిక వేత్త పుట్టగుంట ఆతీష్ ,ఫ్యాక్టరీ ప్రతినిదులు వేజెండ్ల ప్రతాప్, గోగినేని శ్రీధర్ లింగం స్వామి వెంకట్, లయన్స్ క్లబ్ ప్రతినిదులు నందిగుం స్వామి, తాడి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతికోసమే యాత్ర

- **కొండపల్లి గ్రామానికి చేరుకున్న గంగోత్రి-రామేశ్వరం దండయాత్ర భక్తుడు ఉపేంద్ర దాస్కు ఘన స్వాగతం**

విజయవాడ రూరల్,మార్చి, 15,(మనం న్యూస్)ః గంగోత్రి నుంచి రామేశ్వరం వరకు భూమిపై సాష్టాంగ నమస్కారం చేస్తూ దండయాత్ర చేస్తున్న శ్రీ రాముల వారి భక్తుడు ఉపేంద్ర దాస్ ఆదివారం కొండపల్లి గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా షా బుఖారి బాబా ఆస్థానం తరపున సూఫీ మత గురువులు అల్తాఫ్



బాబా ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ యాత్రను లోక కళ్యాణం కోసం చేపట్టిన ఉపేంద్ర దాస్కు ఆశీస్సులు అందజేస్తూ, వారి సంకల్పం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మూడేళ్లుగా కొనసాగుతున్న ఈ కఠోరమైన యాత్ర ఎంతో ఆధ్యాత్మికతతో కూడుకున్నదని, దారి పొడవునా భక్తులు మరియు ప్రజలు ఆయనకు అవసరమైన సేవలు అందించాలని అల్తాఫ్ బాబా కోరారు. అలాగే ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఒక కోరికను తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, భారతదేశంలో అమరావతి రాజధాని నంబర్ వన్ స్థానంలో నిలవాలని ప్రార్థించమని తెలిపారు. ఈ సందర్భంగా ఉపేంద్ర దాస్ మాట్లాడుతూ గంగోత్రి నుంచి రామేశ్వరానికి భూమిపై సాష్టాంగ నమస్కారం చేస్తూ చేస్తున్న ఈ దండయాత్ర ప్రధాన ఉద్దేశం ప్రపంచ శాంతి మరియు లోక కళ్యాణమని పేర్కొన్నారు. భారతదేశంలో



హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సహా అన్ని మతాల ప్రజలు సోదర భావంతో కలిసికట్టుగా జీవించాలని, దేశంలో శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు నెలకొనాలని ప్రార్థిస్తూ తన యాత్రను కొనసాగిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక భక్తులు, గ్రామస్థులు ఉపేంద్ర దాస్కు శుభాకాంక్షలు తెలియజేసి ఆయన యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## ఎంఎల్ఏ వసంత వర్సెస్ కోగంటి

- **ఒకరిపై ఒకరు విమర్శలు**
- **మట్టి దోపిడిలో వసంత నామ్మర్ధి అంటూ కోగంటి సత్యం ఆరోపణలు**
- **ఎమ్మెల్యే వసంతపై కోగంటి మళ్ళీ ఫైర్**

(విజయవాడ, మనం బ్యూరో)ః మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, ఆయన బామ్మర్ది పోసాని కోటేశ్వరరావుపై కోగంటి సత్యం సంచలన ఆరోపణలు చేసారు. బావబామ్మర్దులు కలిసి మైలవరం నియోజకవర్గాన్ని నిలువునా దోచుకుంటున్నారని కోగంటి ధ్వజమెత్తారు. కొండలను పిండి చేసి వేల టన్నుల మట్టిని అక్రమంగా అమ్ముకున్నారని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. విటిపిఎస్ బూడిద చెరువును ఎమ్మెల్యే వసంత, ఎంపీ కేశినేని చిన్ని చెరిసగం పంచుకున్నారని ఆరోపించారు. బూడిద చెరువు టెండర్లు దక్కకపోవడంతోనే స్థానికులను రెచ్చగొట్టి నిరాహార దీక్షలు చేయించారని అన్నారు. మద్యం షాపుల నుండి



నెలవారీ మామూళ్లు వసూలు చేస్తూ.. నకిలీ మద్యాన్ని అమ్మిస్తున్నారని ఫైర్ అయ్యారు. 2019 నుండి ఇసుక, మట్టి అక్రమ రవాణాలో వసంత అగ్రగామిగా ఉన్నారని, గతంలో చంద్రబాబు నాయుడు ఇంటిపై జరిగిన దాడిలో వసంత అనుచరుల పాత్ర ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కొండపల్లి అడవుల్లో మట్టి తవ్వకాలను అడ్డుకున్న దేవినేని ఉమాపై పోలీసులతో దాడి చేయించింది వసంతేనని, అధికారం కోసం ఏ చెట్టుకైనా పాట పాడే మనస్తత్వం వసంత కృష్ణ ప్రసాద్దంటూ కోగంటి ధ్వజమెత్తారు. వసంత, పోసాని కోటయ్యల పాపాల చిట్టా బహిర్గతమయ్యే రోజు దగ్గర్లోనే ఉందంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు.మొన్న బహిరంగంగానే విమర్శలు గుప్పించారు కోగంటి సత్యం. కోగంటి చేసిన ఆరోపణలు అర్ధరహితమని వసంత వర్గీయులు మండిపడుతున్నారు.

## 17,18 తేదిల్లో ఆంధ్రప్రదేశ్ లైఫ్ ఫర్ నేచర్ సదస్సు



**మీడియా అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్ కుమార్**

విజయవాడ,మార్చి,15,(మనం న్యూస్)ః ఈ నెల (మార్చి) 17, 18 తేదీల్లో 'హోటల్ హయత్' (రామవరప్పాడు రింగ్ రోడ్డు సమీపం లో విజయవాడ. సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్, ఆంధ్ర ధ్రదేశ్ లైఫ్ ఫర్ నేచర్ రెండు రోజుల సదస్సును స్థానిక రామవరప్పాడు రింగ్ రోడ్డు సమీపం లోని 'హోటల్ హయత్' లో నిర్వహిస్తున్నట్లు సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ది హబిట్ ట్రస్ట్, సీఎంఎస్ వాతావరణ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సు కు నాలెడ్జి పార్ట్నర్ గా సి.ఆర్. మీడియా అకాడమీ వ్యవహరిస్తోందని ఆయన తెలిపారు. ఈ నెల (మార్చి) 17, 18 తేదీల్లో ఈ సదస్సుని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలిపేందుకు ఈ నెల 16 వ తేదీ( సోమవారం) న మధ్యాహ్నం 3 గంటలకు పాత్రికేయులు సమావేసం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో డా. వాసంతి రావు, డైరక్టర్ జనర ల్ సెంటర్ ఫర్ మీడియా స్టడీస్,, న్యూ ఢిల్లీ, రుషికేశ్ చవాన్, డైరక్టర్, ది హేబిటేట్ న్యూ ఢిల్లీ, లతో పాటు తాము పాల్గొంటామని ఆయన పేర్కొన్నారు. మీడియా సమావేశం వివరాలు.:తేదీ: 16 మార్చి, 2026 (సోమవారం)సమయం: మ. 3 గం.లకు, వేదిక: 'హోటల్ హ్యాయత్', , విజయవాడ.లో జరుగుతుందని అన్నారు.

# వంట గ్యాస్ కొరత లేదు



- **వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**
- **పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్**

(అమరావతి,15 మార్చి,మనం ప్రతినిధి): రాష్ట్రంలో ప్రస్తుతం వంట గ్యాస్ కొరత లేదని వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ సౌరవ్ గౌర్ స్పష్టం చేశారు.మధ్య ప్రాచ్యంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వంటగ్యాస్ సరఫరాకు ఆటంకం లేకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఎల్పిజి కనెక్షన్ల తాజా పరిస్థితిని ఆయన వివరిస్తూ మొత్తం కనెక్షన్ల సంఖ్య 161.19 లక్షలు. వాటిలో ఐవోసీఎల్ః 56.86 లక్షలు (20.79 లక్షల డబుల్ బాటిల్ + 36.07 లక్షల సింగిల్ బాటిల్). హెచ్పీసీఎల్ : 74.11 లక్షలు (28.75 లక్షల డబుల్ బాటిల్ + 45.36 లక్షల సింగిల్ బాటిల్) బీపీసీఎల్ః 30.22 లక్షలు (11.13 లక్షల డబుల్ బాటిల్ + 19.09 లక్షల సింగిల్ బాటిల్) కనెక్షన్లు ఉండగా రోజువారీ ఎల్పీజీ అవసరం దేశీయ ఉపయోగం: 4,000ఎంటీ ; నాన్-డొమెస్టిక్ (వాణిజ్య) వాడకమని తెలిపారు. ఐవోసీఎల్ : 1,350 ఎంటీ డొమెస్టిక్ + 60 ఎంటీ దేశీయ. హెచ్పీసీఎల్: 1,900 ఎంటీ డొమెస్టిక్ + 120 ఎంటీ నాన్-డొమెస్టిక్, బీపీసీఎల్ : 750 ఎంటీడొమెస్టిక్ +6 ఎంటీ దేశీయ కాగా,ఈనెల 15వ తేది అనగా ఆదివారం నాటికి మొత్తం ఎల్పీజీ స్టాక్ లభ్యత 15,699 ఎంటీ (3.82 రోజులకు సరిపోతుంది)అని పేర్కొన్నారు. ఐవోసీఎల్ : వద్ద 7200 ఎంటీ (5.3 రోజులు) (టెర్మినల్ స్టాక్ సహా). హెచ్పీసీఎల్ : వద్ద 6068 ఎంటీ (3 రోజులు). బీపీసీఎల్ : 2,431 ఎంటీ (3.2 రోజులు)కు సరిపోతుందని సౌరవ్ గౌర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితి నియంత్రణలో ఉందని సౌరవ్ గౌర్ తెలిపారు.కొన్ని సోషల్ మీడియాల్లో వినియోగదారులను తప్పుదారి పట్టించేవారు / నిరాధారమైన మరియు తగినంత ఇంధనం దేశవ్యాప్తంగా అందుబాటులో లేదన్న వదంతులు వాస్తవం కాదని ఖండించారు.వంట గ్యాస్ దుర్వినియోగం నిరోధించడానికి ఓటీపీ ఆధారిత డెలివరీ ప్రమాణీకరణ అమలు చేయబడుతోందని పేర్కొన్నారు. పెండింగ్ బుకింగ్స్ యొక్క పర్యవేక్షణ డిస్ట్రిబ్యూటర్ వారీగా, మార్కెట్ వారీగా, జిల్లా వారీగా, సేల్స్ ఏరియా వారీగా, ప్రాంతం-వారీగా ఎప్పటి కప్పుడు పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గృహ అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడానికి పరిశ్రమలకు బల్క్ ఎల్పీజీ సరఫరా నిలిపివేయడం జరిగిందని తెలిపారు.వాణిజ్య (కాని దేశీయ) సరఫరా తీవ్రంగా పరిమితం చేయబడ్డాయని చెప్పారు. ముఖ్యమైన విభాగాలు (ఆసుపత్రులు, హాస్టల్స్, ప్రభుత్వ సేవలు) వాణిజ్య సరఫరా కోసం ప్రాధాన్యత ఇవ్వడం జరిగుతోందని స్పష్టం చేశారు. ఎపి సచివాలయంలోని ఆర్టీజిఎస్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి రెవెన్యూ,పౌర సరఫరాలు,సోషల్ మీడియా పర్యవేక్షణ సెల్: సోషల్ మీడియాను పర్యవేక్షించడానికి మరియు అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా వాస్తవాన్ని తెలియజేయడానికి ఎప్పటి కప్పుడు పత్రికా ప్రకటనలు జారీ జరుగుతోందని సౌరవ్ గౌర్ తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారి నేతృత్వంలో పౌర సరఫరాలు,వ్యవసాయం, పరిశ్రమలు,మౌలిక సదుపాయాలు,ఆర్టీజిఎస్ కార్యదర్శులతో ఏర్పాటైన కమిటీ వంట గ్యాస్ సరఫరా పరిస్థితిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తోందని చెప్పారు.అంతేగాక రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి సహా,మంత్రుల బృందం తాజా పరిణామాలు, పరిస్థితులపై ఎప్పటి కప్పుడు సమీక్షించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయడం జరుగుతోందని వివరించారు. అలాగే జిల్లా స్థాయిలో రెవెన్యూ, పౌరసరఫరాలు,పోలీస్ తదితర విభాగాల అధికారులతో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి ఎల్పిజి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ చేయిస్తున్నారు.ప్రతి ఆరు గంటలకు ఒకసారి ఎల్పిజి స్టాక్ పాయింట్లను తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పౌర సరఫరాల శాఖ కమీషనర్ సౌరవ్ గౌర్ స్పష్టం చేశారు.

# పేదలకు అండగా సిఎం సహాయనిధి

- **లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమెల్యే బొండా**

విజయవాడ సెంట్రల్ మార్చ్ 15 (మనం న్యూస్)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా ఉంటుందని ప్రభుత్వ విప్,విజయవాడ సెంట్రల్ ఎంఎల్ఏ బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం బి ఆర్ టి ఎస్ రోడ్డు లోని ఎమ్మెల్యే కార్యాలయం లో .సెంట్రల్ పరిధిలోని పలు డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు. 29వ డివిజన్ మధురానగర్ కు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన మొత్తం రూ.2,55,314 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు. అలాగే 23వ డివిజన్ కు చెందిన ఎస్. సురేంద్ర అనారోగ్య కారణంగా మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.2 లక్షల రూపాయల చెక్కును అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ.పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్యం, ప్రమాదాలు లేదా అనుకోని పరిస్థితుల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు ముఖ్యమంత్రి సహాయనిధి వారికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. అవసర సమయంలో ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలబడి సహాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకుని వాటిని వినియోగించుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రతి సంక్షేమ పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో:- 23వ డివిజన్ కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ తోఫా కిట్లను పంపిణి చేసిన మాజీ మంత్రి



విజయవాడ సెంట్రల్, మార్చి 15 (మనం న్యూస్)ః పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు అండగా ఉండాలనే సేవా దృక్పథంతో ఆదివారం విజయవాడలోని చిట్టినగర్ షాదీఖానా నందు 'రంజాన్ తోఫా' పంపిణీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ నాయకులు షేక్ మెహరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు వెలంపల్లి శ్రీనివాసరావు మరియు ఫైబర్ నెట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పునురు గౌతమ్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి, ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. పవిత్రమైన ఈ నెలలో తోటి వారికి సాయం చేయడం ఎంతో సంతోషాన్నిస్తుందని, ముస్లిం సోదరులందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా పేద ముస్లిం కుటుంబాలకు తోఫా అందించాలనే సంకల్పంతో షేక్ మెహరాజ్ మరియు వారి కుటుంబ సభ్యులు ఈ సామాజిక కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. మెహరాజ్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడమే కాకుండా, రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు మరియు ఇతర సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు మేలు చేస్తున్నారని, దీనివల్ల అల్లాహ్ ఆశీస్సులు లభిస్తాయనే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమని, ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ రంజాన్ ప్రార్థనల్లో జగన్ మోహన్ రెడ్డి కి అల్లాహ్ దీవెనలు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ గౌస్ మొహిద్దీన్, ముస్లిం సోదరులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# థ్యాంక్యూ...మనమిత్ర

- **వాట్సాప్ గవర్నెన్స్కు టెన్త్ విద్యార్థుల అపూర్వ ఆదరణ**
- **హాయ్ అనగానే విద్యార్థుల చేతలో వాలిన హాల్ టికెట్లు**
- **హాల్ టికెట్ల కోసం 3.16 లక్షల హిట్లు**
- **2.38 లక్షల మందికి వాట్సాప్ ద్వారా హాల్ టికెట్లు**

అమరావతి,మార్చి,15,(మనం న్యూస్): మనమిత్ర వాట్సాప్ గవర్నెన్సును పదో తరగతి విద్యార్థులు గణనీయంగా వినియోగించుకుని తమ హాల్ టికెట్లను లక్షల సంఖ్యలో దీని ద్వారా పొందారు. రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ప్రభుత్వం పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్లను మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 9552300009 నెంబరు ద్వారా పొందే సదుపాయం కల్పించింది. ఈ సదుపాయాన్ని పదో తరగతి విద్యార్థులు పెద్ద ఎత్తున వినియోగించుకుని హాల్ టికెట్లు పొందారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్కు పదో తరగతి విద్యార్థుల నుంచి మొత్తం 3,16,990 హిట్లు వచ్చాయి. అలాగే 2,38,728 మంది విద్యార్థులు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా తమ హాల్ టికెట్లను డౌన్లోడు చేసుకున్నారు. విద్యాశాఖ లీప్ యాప్ ద్వారా 65,477 మంది హాల్ టికెట్లు డౌన్లోడు చేసుకోగా, అత్యధికంగా ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా 7,53,834 మంది హాల్ టికెట్లు పొందారు.

## విద్యార్థుల్లో పెరిగిన డిజటల్ స్పృహ

పదో తగరతి పబ్లిక్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల్లో డిజిటల్ స్ప ృహ పెరిగింది. గతానికంటే భిన్నంగా ఈ సారి విద్యార్థులు లక్షల సంఖ్యలో తమ హాల్ టికెట్లను డిజిటల్ రూపంలో ఆన్లైన్, మనమిత్ర, లీప్ యాప్ల ద్వారా పొందారు. గతంలో ఎక్కువ మంది నేరుగా పాఠశాలకు వెళ్లి ఫిజికల్గా హాల్ టికెట్లు పొందేవారు. ఇప్పుడు ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది.




# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

- **నార్త్ ఏసిపి పి. సత్యానందం**

విజయవాడ సెంట్రల్ మార్చి 15, మనం న్యూస్)ః నగరంలో అసాంఘిక కార్యకలాపలు, అక్రమ రవాణా జరిగినా ఉపేక్షించేదిలేదని, శాంతి భద్రతలకు విఘాతం లేకుండా చూడాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ఏ.డి.సి.పి. రామకృష్ణ పర్యవేక్షణలో నార్త్ డివిజన్ ఏ.సి.పి. పి.సత్యానందం స్వీయ పర్యవేక్షణలో లా ఆర్డర్, టాస్క్ ఫోర్స్, ఎస్.బి. మరియు సి.ఏ.ఆర్. సిబ్బందితో కలిసి పలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి రాత్రి సమయంలో అజిత్ సింగ్ నగర్ మరియు నున్న పోలీస్ స్టేషన్ల పరిధిలోని క్రైమ్ హాట్ స్పాట్స్ పరిసర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలను నిర్వహించినారు. గత రెండు రోజులలో జరిగిన ప్రత్యేక తనిఖీలలో 24 మందిని ఒపెన్ ప్రదెసాలలో మద్యం సేవించి న్యూసెన్స్ చేయు వారిని, సరైన రికార్డులు లేని 20 బైకులను, ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న ఒక కారును, 45 మంది అనుమానితులను విచారించి వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపరాధని, ద్విచక్ర విధిగా హెల్మెట్ ధరించాలని, నగరంలో ఎక్కడా అసాంఘిక కార్యకలాపలు, అక్రమ రవాణా జరిగినా ఉపేక్షించేదిలేదని, శాంతి భద్రతలకు పరిరక్షణే దేయంగా తనిఖీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



## పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు

- మహిళా కమిషన్ చైర్మన్ శైలజ

(మంగళగిరి, మార్చి,15,మనం న్యూస్): ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలను సమర్థవంతంగా రాయండి నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్మన్ డాక్టర్ రాయపాటి శైలజ ఒక ప్రకటన ద్వారా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రకటనలో ఆమె మాట్లాడుతూ....... పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా అచంచలమైన ఆత్మవిశ్వాసంతో పరీక్షలను సమర్థవంతంగా రాయాలని సూచించారు. ఏడాది పొడవునా మీరు పడిన కష్టం, ఇష్టంతో చదివిన చదువు ఈ పరీక్షల ద్వారా మీరు మీ సామర్థ్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని నిరూపించుకునే గొప్ప అవకాశం వచ్చిందన్నారు.ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలను సమర్థవంతంగా రాయండి. ఈ పరీక్షల్లో మీరు ఘనవిజయం సాధించి, మీ



తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను.

## అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్ మార్చ్ 15 (మనం న్యూస్): సింగ్ నగర్ లో ఎమ్మెల్యే కార్యాలయం నందు ప్రభుత్వ విప్, సెంట్రల్ బొండా ఉమామహేశ్వరరావు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ. అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానుభావులని, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమైన ఘట్టమని పేర్కొన్నారు.పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతిలో ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లా , ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని, తెలుగు ప్రజల ఆత్మగౌరవం, భాషా గౌరవం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు



సేవలను ప్రతి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిదని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని తెలుగు జాతి ఐక్యతను మరింత బలపరచాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అమరావతిలో జరిగే ప్రధాన కార్యక్రమాన్ని లైవ్ ప్రసారం ద్వారా వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ ల నుండి అమరావతిలో నిర్వహించే ఈ వేడుకకు బస్సు మార్గాన్ని కూడా ప్రజలకు ఏర్పాటు చేశామనిబస్సు పాయింట్లు :- 64,63,62 డివిజన్ లకు రాజీవ్ నగర్ ఆయుర్వేదిక్ వైద్యశాలను వద్ద... 61,60,59,58 డివిజన్ లకు అజిత్ సింగ్ నగర్ బసవ పున్నయ్య స్టేడియం వద్ద... 57,36,33,32,31,30,29 డివిజన్ లకు ముత్యాలంపాడు గవర్నమెంట్ ప్రెస్ సెంటర్ వద్ద... 28,27,26,25,24,23,1 డివిజన్ లకు బి ఆర్ టి ఎస్ రోడ్డు రైల్వే క్వాటర్స్ వద్ద ఏర్పాటు చేయడమైనది దయచేసి అందరూ గమనించి సకాలంలో పైన తెలిపిన పాయింట్లకు చేరుకోవలసినదిగా కోరుచున్నాము. అమరజీవి పొట్టి శ్రీరాములు మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని చాటేలా ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కోరారు.

# ఏపీలో అవేర్ వ్యవస్థకు శ్రీకారం

అమరావతి, మనంప్రత్యేక ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో మాదిరిగానే ప్రజలను వేసవి నుంచి అప్రమత్త చేసేందుకు అవేర్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ వ్యవస్థ ద్వారా రాబోయే 4 నుంచి ఐదు రోజుల వరకు వేసవి తీవ్రత ఎలా ఉంటుందో తెలుసుకుని తద్వారా ప్రజలను ప్రభుత్వం అలర్ట్ చేయనుంది. అంతేకాదు అందుకు తగినట్లుగా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయనుంది.

వేసవి తీవ్రత అంచనాలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్రంలో క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు ఆధారంగా రూపొందించిన సమ్మర్ యాక్షన్ ప్లాన్-2026'పై ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ చర్చించారు. వేసవి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేయడం, వడ దెబ్బకు గురైతే సదరు లక్షణాలను వెన్వెంటనే గుర్తించి సకాలంలో వైద్యులను సంప్రదించేలా అవగాహన కల్పించడం, ఇలాంటి కేసుల్లో చికిత్స ఎలా అందించాలన్న దానిపై వైద్యులు, పారా మెడికల్ సిబ్బందికి వర్చువల్ విధానంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుండడం, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నుంచి వస్తున్న సలహాలు, సూచనలు, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, రాష్ట్రంలోని పరిస్థితులపై వంటి అంశాల గురించి వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ బాబు, ఇతర అధికారులతో మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ నేడొక ప్రకటన జారీచేశారు.



### 'అవేర్' ద్వారా 4-5 రోజుల ముందుగానే హెచ్చరికలు

ఆవేర్ ప్లాటుఫామ్ ద్వారా రానున్న 4 నుంచి 5 రోజుల్లో వేసవి తీవ్రత ఎలా ఉంటుందన్న సమాచారం తెలుసుకునేవిధంగా ఏర్పాట్లు జరిగాయి. వాతావరణం కేంద్రాల ద్వారా అందే సమాచారం ఆధారంగా ఏ ప్రాంతాల్లో వేసవి తీవ్రత ఎక్కువగా ఉ౦దో గుర్తిస్తారు. ఈ సమాచారం జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులకు అందుబాటులో ఉంటుంది. దీనికి అనుగుణంగా వీరు చర్యలు తీసుకుంటారు.

### అప్రమత్త చేసేలా..

27 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 32 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదు జరిగితే...దానిని 'హెచ్చరిక (కాషన్)గా గుర్తిస్తున్నారు. 33 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 41 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదైతే దానిని 'అపాయం-డేంజర్లో ' ఉన్నట్లు, 42 నుంచి 54 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదైతే దానిని 'మరింత అపాయం' (వెరీ డేంజర్)గా అవేర్ డిజిటల్ ప్లాటుఫాంలో గుర్తిస్తారు.

గతౌలో ( హిస్టారికల్ డేటా ఆధారంగా) ఉష్ణోగ్రతల నమోదు ఆధారంగా కూడా జాగ్రత్తలు తీసుకునేందుకు 'అవేర్' డిజిటల్ ప్లాటుఫారమ్ను కూడా ఉపయోగిస్తున్నారు. సీజనల్ వ్యాధులను రియల్ టైమ్లో పర్యవేక్షించి, వ్యాధులు వ్యాప్తిచెందకుండా చర్యలు తీసుకునేందుకు ఆర్టీజీఎస్లోని 'అవేర్ (అడ్వాన్స్ వార్నింగ్ అడ్వైయిజరీ ఫర్ రిసిలియెంటు ఎకోసిస్టమ్) సేవలను ఇప్పటికే వైద్య, ఆరోగ్య శాఖ వినియోగించుకుంటోంది. గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలోని ఏయే జిల్లాల్లో, మండలాల్లో వేసవి తీవ్రత ఎక్కువగా ఉందో మ్యాపింగ్ ద్వారా తెలుసుకునేలా ఏర్పాటుచేశారు ఐహెచ్ఐపీ పోర్టల్ ద్వారా రోజూవారీ డేటా సేకరణ నిర్వహిస్తూ రియలుటైం మానిటరింగ్ చేస్తున్నారు.

### శిక్షణ కార్యక్రమాలతో సన్నద్ధం!

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సర్వైలెన్స్ ఆఫీసర్స్, ఎపిడిమియాలజిస్టులు, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్లకు సమ్మర్ యాక్షన్ ప్లాన్-2026 గురించి వర్చువల్ విధానంలో వివరించారు. వీరి ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యులు, పారా మెడికల్ సిబ్బందికి తిరిగి శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు జరుగుతున్నాయి. అలాగే కేంద్ర, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు జాతీయ స్థాయిలో భాగంగా జిల్లాల్లో ఉండే వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో వర్చువల్ గా శిక్షణ ఇచ్చారు

### హీటు స్ట్రోక్ (వడ దెబ్బ) కేసులు ఎలా గుర్తించాలి?

పోర్టలు (ఎన్పీసీసీహెచ్ఎచ్-ఐహెచ్ఐపీ)లో ఎలా నమోదు చేయాలి, ఇతర అంశాల గురించి వివరించారు దీనికి అనుగుణంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు కూడా జిల్లా అధికారులకు వివరించారు.

### ముందస్తు జాగ్రత్తలు!

ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వడదెబ్బకు గురైన వారికి ప్రాథమిక చికిత్స అందించేలా ఏర్పాట్లు జరిగాయి. కేసు తీవ్రత అనుసరించి ఉన్నత చికిత్స నిమిత్తం ఉన్నతస్థాయి ఆసుపత్రులకు 108 అంబులెన్సుల ద్వారా తరలించేలా ప్రణాళికలు సిద్ధంచేశారు ఓఆర్ఎస్ (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్) ప్యాకెట్లు 1,71,66,381) అన్ని ఆసుపత్రుల్లో సిద్ధంచేశారు. పీహెచ్సీల్లో 50,74,423, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో 16,77,787 చొప్పున ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయని మంత్రి శ్రీ సత్యకుమార్ తెలిపారు అవసరాలకు తగ్గట్లు ఐవీ ఫ్లూయిడ్స్ కూడా సిద్ధంచేసినట్లు చెప్పారు.

### సహచర శాఖలతో సమన్వయం!

గర్భిణులు, వృద్ధులు, శిశువులు, నిర్మాణ రంగం కూలీలు, గ్రానైటు, నరేగా వర్కర్స్, ట్రాఫిక్ పోలీసులు, వేసవి తీవ్రతకు ప్రభావితమయ్యే ఇతర రంగాల వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని జిల్లా అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్, కార్పొరేషన్, డిజాస్టర్ మేనేజ్మెంటు, పోలీసు, ఫైర్ అండ్ సేఫ్టీ, విద్యుత్తు, గ్రామీణ నీటిపారుదల, విద్యా శాఖ, కార్మిక, ఇతర శాఖల వారితో సమన్వయంతో వ్యవహరించి, వేసవితీవ్రతకు దూరంగా ఉండేలా ప్రజల్లో అవగాహన తేవాలని మంత్రి స్పష్టంచేశారు. వేసవి తీవ్రతకు అనుగుణంగా చర్యలు తీసుకోవడంలో జూన్ వరకు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

### కేసుల నమోదు వివరాలు!

రాష్ట్రంలో 2023లో 833, 2024లో 4,444, 2025లో 5,154 చొప్పున కేసుల నమోదు జరిగింది రిపోర్టింగ్ పెరిగేకొద్దీ కేసులు పెరుగుతున్నాయి. 2025లో అత్యధికంగా ఏలూరు జిల్లాలో 1,284, కృష్ణా-1,214, విశాఖ-1,089, కడప-325, పల్నాడు జిల్లాలో 268 చొప్పున వడదెబ్బ కేసుల నమోదయ్యాయి. వేసవి తీవ్రత రాయలసీమ, సముద్రతీర ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. 2025లో కోనసీమలో అత్యధికంగా 47.7 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైంది.

# మానసిక ప్రశాంతతతో అత్యుత్తమ ఫలితాలు

- బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులకు మంత్రి సవిత పిలుపు



**అమరావతి,మార్చి,15,మనం ప్రత్యేక ప్రతినిధి :** నేటి నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత శుభాకాంక్షలు తెలియజేశారు. ఎటువంటి ఆందోళనకు, మానసిక ఒత్తిడికి గురి కావొద్దని, మానసిక ప్రశాంతతతో పరీక్షలు రాసి, అత్యుత్తమ ఫలితాలు రాబట్టాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలో నేటి నుంచి ప్రారంభం కాబోయే పదో పరీక్షలకు 13,604 మంది బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. వారిలో బీసీ హాస్టళ్ల విద్యార్థులు 8,068 మంది, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 5,536 మంది ఉన్నారన్నారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు రాబట్టడానికి బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, మెటీరియళ్లు అందజేశామన్నారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విద్యార్థి దశలో పదో తరగతి ఎంతో కీలకమన్నారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేరుస్తూ, ఉపాధ్యాయుల దిశానిర్దేశంలో అత్యుత్తమ మార్కుల సాధించాలన్నారు. పరీక్షలకు మానసిక ప్రశాంతతతో హాజరుకావాలని, ఎటువంటి ఆందోళనకు, మానసిక ఒత్తిడికి గురి కావొద్దని విద్యార్థులకు మంత్రి సూచించారు. టెన్త్ విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. పరీక్షా కేంద్రాలకు హాల్ టికెట్లతో ముందుగానే చేరుకోవాలన్నారు. బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో మౌలిక సదుపాయలు, పౌష్టికాహారంతో కూడిన మెనూ అందిస్తోందన్నారు. విద్యార్థులకు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. గతేడాది ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఈ ఏడాది కూడా ఎంజేపీ విద్యార్థులతో పాటు బీసీ హాస్టళ్ల విద్యార్థులు కూడా టెన్త్ పరీక్షల్లో వంద శాతం మేర ఉత్తీర్ణతా శాతం సాధించి, కూటమి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని మంత్రి ఆకాంక్షించారు. డీబీసీడబ్ల్యూవోలు, ఇతర సిబ్బంది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల వెంటే ఉండాలని, పరీక్షలు అవ్వగానే వారిని తిరిగి హాస్టళ్లకు, ఎంజేపీ స్కూళ్లకు క్షేమంగా తీసుకురావాలని మంత్రి సవిత ఆదేశించారు.

# ఎంపీ సమాజానికి ఏం మెసేజ్ ఇస్తున్నాడు?

## ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల

**అమరావతి,మార్చి,15,మనం ప్రత్యేక ప్రతినిధి :** తెలంగాణలోని హైదరాబాద్ శివారు మొయినాబాద్లో జరిగిన డ్రగ్స్ పార్టీలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్కు పాజిటివ్ వచ్చిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పందించారు. ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ డ్రగ్స్ సేవిస్తూ ప్రజలకు ఏం మెసేజ్ ఇద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు. డ్రగ్స్ సేవించినదుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.మొయినాబాద్ డ్రగ్స్ పార్టీలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ దొరకడం సిగ్గుచేటు అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఢిల్లీలో పార్లమెంట్ జరుగుతుంటే ఈ ఎంపీ ఇక్కడ కొకైన్తో విందు చిందు చేస్తున్నాడు అని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇదెక్కడి భాద్యతారాహిత్యం ? అని ప్రశ్నించారు. డ్రగ్స్ టెస్ట్లో పాజిటివ్ వచ్చింది కదా...? ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు ఏం చర్యలు తీసుకుంటారు ? అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల నిలదీశారు.

### ఎంపీ పుట్టాపై చర్యలు తీసుకోవాలి

'డ్రగ్స్ తీసుకుంటూ పట్టబడ్డ ఎంపీ సమాజానికి ఏం మెసేజ్ ఇస్తున్నాడు ?. యువత డ్రగ్స్ వాడాలని ఎంపీ ఎంకరేజ్ చేస్తున్నారా?. ఓట్లేసి గెలిపించిన ఏలూరు ప్రజలకు ఎంపీ పుట్టా మహేశ్ ఏం సమాధానం చెప్తారు?'అని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల నిలదీశారు.ఎంపీ పదవి నుంచి పుట్టా మహేష్ను వెంటనే తొలగించాలి. పార్టీ నుంచి వెంటనే సస్పెన్షన్ విధించాలి.డ్రగ్స్ పై నిజంగా ఉక్కుపాదం మోపితే ఎంపీపుట్టా మహేష్పై చర్యలు తీసుకొని సీఎం చంద్రబాబు నాయుడు తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలి అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు

### మొయినా బాద్లోని ఫామ్ హౌస్లో డ్రగ్స్ పార్టీ

హైదరాబాద్ శివారు మొయినాబాద్లోని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్హౌస్లో డ్రగ్స్ పార్టీ ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలో పాల్గొన్నవారిలో ఐదుగురికి డ్రగ్స్ పాజిటివ్గా వచ్చినట్టుగా పోలీసులు తొలుత తెలిపారు. అయితే తాజాగా టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్కు కూడా డ్రగ్స్ పాజిటివ్గా నిర్ధారణ అయిందని వెల్లడించారు. మొత్తంగా మొయినాబాద్ ఫామ్హౌస్లో డ్రగ్స్ పార్టీ కేసులో ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్గా నిర్ధారణ అయిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, ఏపీకి చెందిన టీడీపీ ఎంపీ పుట్టా మహేష్, రితేష్ రెడ్డి, నమిత్, కౌశిక్ రవి, అర్జున్ రెడ్డిలు డ్రగ్స్ టెస్టులో పాజిటివ్గా నిర్ధారణ అయిందని వెల్లడించారు. ఫామ్హౌస్పై దాడి చేసిన తర్వాత నిన్న రాత్రి నిర్వహించిన ర్యాపిడ్ టెస్టులో ఎంపీ పుట్టా మహేష్కు నెగిటివ్ వచ్చిందని తెలిపారు. అయితే బ్లడ్ టెస్టులో పుట్టా మహేష్కు పాజిటివ్ వచ్చిందని చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఈగల్ టీమ్ ఎస్పీ గిరిధర్ వెల్లడించారు. మొయినాబాద్లోని ఓ ఫామ్ హౌస్లో డ్రగ్స్ పార్టీ గురించి పక్కా సమాచారం రావడంతో... ఉన్నతాధికారుల అనుమతి తీసుకుని, స్థానిక పోలీసుల సమన్వయంతో దాడులు చేసినట్టుగా తెలిపారు. అయితే తాము ఫామ్హౌస్లోకి ప్రవేశించే సమయంలో కాల్పుల శబ్దం వినిపించిందని... దీంతో మరింత వేగంగా స్పందించామని చెప్పారు. నమిత్ అనే వ్యక్తి కాల్పులు జరిపినట్టుగా గుర్తించామని తెలిపారు. దీంతో వెంటనే రివాల్వర్ను సీజ్ చేసి... అక్కడున్న 11 మందిని పక్కకు తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. డ్రగ్స్ కిట్తో టెస్టులు చేయగా ఐదుగురికి పాజిటివ్గా నిర్ధారణ అయిందని పోలీసులు వెల్లడించారు.



# స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్

- అమరావతిలో అమరజీవి భారీ విగ్రహం
- 58 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు
- నేడు ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- విజయవాడలో ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందులో పాల్గొననున్న సీఎం

**అమరావతి, మార్చి 15,మనం ప్రతినిధి:** నారా చంద్రబాబు నాయుడు సోమవారం అమరావతి, విజయవాడలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక అయిన అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ విగ్రహావిష్కరణ, మరోవైపు రంజాన్ పవిత్రతను చాటుతూ ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరపున ఇచ్చే ఇఫ్తార్ విందులో సీఎం పాల్గొననున్నారు. ఉదయం 11:15 గంటలకు అమరావతిలో శాఖమూరు పార్కు వద్ద ఏర్పాటు చేసిన 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారు. అమరజీవి త్యాగానికి స్ఫూర్తిగా ఈ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని రూ.150 కోట్ల అంచనా వ్యయంతో తలపెట్టిన ఈ ప్రాజెక్టులో భాగంగా 6.80 ఎకరాల స్థలంలో మొదటి దశ పనులు పూర్తి అయ్యాయి. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కేవలం 6 నెలల్లోనే రికార్డు స్థాయిలో పనులు చేపట్టి 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ స్ట్రక్చర్ను ఉపయోగించారు. రెండో దశలో ఇక్కడ మ్యూజియం, ఫోటో గ్యాలరీ, ఆడిటోరియం, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను నిర్మించనున్నారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 58 రోజుల పాటు పోరాడిన శ్రీరాములు త్యాగాన్ని చాటిచెప్పేలా ఈ స్మృతీవనాన్ని తీర్చిదిద్దనున్నారు. సాయంత్రం 05:40 గంటలకు విజయవాడ చేరుకుని ముస్లిం సోదరుల గౌరవార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి పాల్గొంటారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనారిటీలకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారితో కలిసి ఆయన ఇఫ్తార్ విందు స్వీకరిస్తారు.

